Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
1-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 20

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## రైతు రుణమాఫీ చేసిన
# చరిత్ర మాదే




## ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు రుణమాఫీ

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు.

రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?

బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్

రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు

ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?

మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్, నవంబర్ 30 (ఆర్ఎన్ఎ): గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు.

- మిగతా 2వ పేజీలో



## రైతుబంధును శాశ్వతంగా
# బంద్ పెట్టే కుట్ర

బీఆర్ఎస్ పాలనలో రైతులు కళకళలాడారు

ఐక్యరాజ్యసమితి మెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్

కేసీఆర్ సంక్షేమాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు : మాజీ మంత్రి హరీశ్‌రావు

2లో

## రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల
# మందికి పింఛన్లు

పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదే

5 నెలల్లో రూ.18వేల కోట్లు పంపిణీ చేశాం

3 నెలలకోసారి పింఛను తీసుకునే సౌకర్యం కల్పించాం

ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా

రాయలసీమను రతనాల సీమగా మార్చుతా

రాయదుర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం'

హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు పెట్టం

నేమకల్లులో పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు వెల్లడి

9లో

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ అధికారి నిఖేశ్‌కుమార్ అవినీతి బట్టబయలు



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ చేసిన ఏసీబీ

బఫర్ జోన్లలో అనుమతులు..

అందుకు ప్రతిగా లంచాలుగా ఆస్తులు

19 ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన తనిఖీలు..
రూ. 17.73 కోట్ల ఆస్తుల గుర్తింపు..

బహిరంగ మార్కెట్‌లో వాటి విలువ రూ. 200 కోట్లపైనే

హైదరాబాద్, నవంబర్ 30 (ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏసీబీ వలకు భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటిపారుదల శాఖ ఏఈఈ నిఖేశ్ కుమార్ నివాసంలో ఏసీబీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శనివారం ఉదయం 6 గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. నిఖేష్ ఇంటితో పాటు బంధువుల నివాసాలలో 25 నుంచి 30 చోట్ల సోదాలు జరుగుతున్నాయి. ఏసీబీ ప్రాథమిక సమాచారం ప్రకారం నిఖేష్ కుమార్ ఆస్తుల విలువ రూ.150 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

2లో



# 'మహా' సంకటం

ముహూర్తం ఖరారైనా మహా కొత్త సీఎంపై వీడని సందిగ్ధత

డిసెంబరు 5 సాయంత్రం 5 గంటలకు సీఎం ప్రమాణం

బీజేపీ నుంచే కొత్త సీఎం ఉంటారన్న అజిత్ పవార్


- మిగతా 2,3వ పేజీలో

# చెన్నై జలదిగ్బంధం

తమిళనాట పలు జిల్లాల్లోనూ తుఫాను బీభత్సం..
స్తంభించిన జనజీవనం

చెన్నై విమానాశ్రయం మూసివేత

విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి



2లో

## 6న సరూర్‌నగర్ స్టేడియంలో
# బీజేపీ సభ

హైదరాబాద్: కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలను ఎండగడుతూ డిసెంబర్ 6న నగరంలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బహిరంగసభ నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఈ సభలో జాతీయ నేతలు పాల్గొనే అవకాశముందని పార్టీ వర్గాల సమాచారం.



## టీజీపీఎస్సీ చైర్మన్‌గా
# బుర్రా వెంకటేశం



# రైతుబంధును శాశ్వతంగా బంద్ పెట్టే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆనాడు కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలపై ఐక్యరాజ్య సమితిసాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా బంద్ పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గుచేటని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. రైతుబంధు కంటే సన్నాలకిచ్చే రూ.500 బోనసే మేలని రైతులు చెబుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం శోచనీయమన్నారు. ప్రపంచంలో రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక పథకం రైతుబంధు అని ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని గుర్తుచేశారు. అలాంటి గొప్ప పథకాన్ని ఒక ప్రణాళిక ప్రకారం రూపుమాపే ప్రయత్నం చేస్తుండడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ.26 కోట్లు మాత్రమేనని చెప్పారు. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ.15 వేలు చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుందని తెలిపారు. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ సగం మందికి చేసి, సగం మందికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఆ తర్వాత అన్ని పంటలకు బోనస్ అని, చివరకు సన్నాళ్లకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు రైతుబంధును శాశ్వతంగా రద్దు చేసే ప్రయత్నం మొదలుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధును బందు చేస్తారని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారని గుర్తుచేశారు. అనుకున్నట్టే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నదని చెప్పారు. రైతు భరోసా వస్తదని ఎదురుచూస్తున్న రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు మోసపోయినట్లేనా అని ప్రశ్నించారు. రైతులను విజయవంతంగా మోసం చేసినందుకు రైతు పండుగ నిర్వహిస్తున్నావా రేవంత్ రెడ్డి అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పి, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక దగా చేసినందుకు విజయోత్సవాలా రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేష్ కుమార్ కు చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని 25 ప్రదేశాలలో ఏసీబీ దాడులు చేసింది. తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. నిఖేశ్ కుమార్ గతంలో లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో మే నెలలో జైలు పాలయ్యారు. ఈ కేసు విచారణలో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ దాడులు చేపట్టింది. ఏసీబీ వెలికితీసిన ఆస్తులలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. నిఖేశ్ కుమార్‌ను ఈ ఏడాది మేలో ఒక ప్రత్యేక కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా మణికొండలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి అనే ఫిర్యాదుదారుడి నుంచి ఏఈఈ నిఖేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. భన్సీ లాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కె. కార్తీక్ , సర్వేయర్ పి. గణేష్ సర్వేయర్ తో కలిసి రూ. 1,00,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మణికొండలోని నెక్నాంపూర్‌లో ఓ నిర్మాణ ప్రాజెక్టు కోసం ఎన్‌వోసీ ఇచ్చేందుకు, ఫార్వార్డ్ చేయడానికి అధికారులు రూ. 2,50,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో అప్పటికే రూ.1,50,000 అడ్వాన్స్‌గా చెల్లించగా, మిగిలిన రూ.1,00,000 అందజేస్తున్న సమయంలో ఏసీబీ దాడి చేసింది. సర్వేయర్ గణేష్ సర్వే చేయడానికి రూ. 40,000 డిమాండ్ చేసి లంచం తీసుకున్నాడు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఏసీబీ...నిఖేష్ కుమార్ ఆస్తులపై ఆరా తీసింది. నిఖేష్ కుమార్ నివాసం, అతడి సన్నిహితుల ఇళ్లపై నిఘా పెట్టి శనివారం ఉదయం 6 గంటల నుంచి హైదరాబాద్ తో పాటు తెలుగు రాష్ట్రాలలోని 30 వరకు చోట్ల ఏసీబీ సోదాలు చేపట్టింది. ఏసీబీ సోదాల్లో భారీగా వ్యవసాయ భూములు, భవనాలు, భారీగా బంగారం, ఫామ్ హౌస్ ఇతర ఆస్తులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అక్రమాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను సీజ్ చేశారు. ఏసీబీ గుర్తించిన అక్రమాస్తుల విలువ రూ.100 -రూ.150 కోట్లు, అంతకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. గండిపేట బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిఖేష్ కుమార్ అనుమతులు ఇచ్చినట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. గండిపేట, హిమాయత్ సాగర్, నార్సింగి, రాజేంద్రనగర్, మణికొండ పరిధిలో నిఖేష్ భారీగా అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆయన పేరిట మూడు ఇళ్లు, రూ.80 కోట్ల ఫామ్ హౌస్‌లు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన నిఖేష్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నారు. ఈ కేసులో సస్పెండ్ అయిన నిఖేష్ ప్రస్తుతం ఇంటి వద్దే ఉన్నా... ఆయనపై వరుసగా ఫిర్యాదులు రావడంతో ఏసీబీ దాడులు చేపట్టింది.

## 6న సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జ్‌షీట్ విడుదలలో భాగంగా 6 గ్యారంటీలు, 66 హామీల అమలుతీరు, ఒక్కొక్క గ్యారంటీ ప్రస్తావన, అది ఎలా ఆచరణకు నోచుకోలేదో వివరిస్తూ గ్రాఫిక్స్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, వీడియో క్లిప్పింగ్‌లు తదితరాలను ప్రదర్శించనున్నారు. ఆదివారం నుంచి ఈనెల 5 దాకా కాంగ్రెస్ పార్టీ హామీల అమల్లో విఫలం కావడాన్ని ఎత్తిచూపుతూ రాష్ట్ర, జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిల్లో చార్జ్‌షీట్ల విడుదల, బైక్‌ర్యాలీలు, కాంగ్రెస్ గ్యారంటీల గారడీ.. ఆరు అబద్ధాలు 66 మోసాల పేరిట ఇంటింటికీ కరపత్రాల పంపిణీ, ఇతర రూపాల్లో ప్రచార కార్యక్రమాలను చేపట్టనున్నారు. అలాగే కాంగ్రెస్ ఏడాది పాలనపై, హామీల అమల్లో వెనకడుగుపై ప్రజల నుంచి ఫిర్యాదు పత్రాలను స్వీకరించనున్నారు. కాంగ్రెస్ ప్రతీ పథకం, ప్రతీ నిర్ణయం ప్రజల సంక్షేమానికి కాకుండా వారిని దోచుకోవడమే లక్ష్యంగా చేసుకుందని పేర్కొంటూ ఈ పత్రాన్ని బీజేపీ సిద్ధంచేసింది. కాంగ్రెస్ పార్టీ మహిళలు, యువత, రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకిచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రచారం సందర్భంగా ప్రస్తావించాలని నిర్ణయించారు.



# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

(మొదటి పేజీ తరువాయి)

రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు. కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.

## చెన్నై జలదిగ్బంధం

(మొదటి పేజీ తరువాయి)

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** ఫెంగల్ తుఫాన్ తమిళనాడును వణికిస్తోంది. తీరం దాటక ముందే కుండపోత వర్షాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఫెంగల్. భారీ వర్షాలతో అతలాకుతలం అవుతుంది చెన్నై. ఈ తుఫానుపై అధికారులతో సీఎం స్టాలిన్ సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా సహాయక చర్యలపై సీంఎ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. చెన్నై సహా ఆరు జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ రాత్రికి చెన్నైలో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీఎం స్టాలిన్ సూచించారు. లోతట్టుప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సీఎం తెలిపారు. ఇప్పటికే తమిళనాడులో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది.భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెంగల్‌పట్టు, మహాబలిపురం, కడలూరులో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. తుఫాన్ భయంతో ఫ్లై ఓవర్లపై కార్ల పార్కింగ్, సబ్‌వేలను మూసివేశారు. దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. తుఫాన్ ప్రభావంతో సముద్రంలో అలలు ఎగిసిపడుతున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక జారీ చేసింది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులను సైతం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో 9 జిల్లాల పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. రేపు ఆదివారం సాధారణంగా సెలవు. 9 జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించిన అక్కడ ప్రభుత్వం.. పరిస్థితి అలాగే ఉంటే సోమవారం కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉంది. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం, కళ్లకురిచ్చి, రాణిపేటైలో నిరంతర వర్షాల కారణంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అలాగే తంజావూరు జిల్లాలో కుంభకోణం, తిరువిడైమరుదూర్ తాలూకాలలో కురుస్తున్న వర్షాల కారణంగా పాఠశాలలకు మాత్రమే సెలవు ప్రకటించారు. అయితే తుఫాను కారణంగా పాఠశాల, కళాశాలలకు మరిన్ని సెలవులు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ఆ రాష్ట్ర విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతోంది. అలాగే చెన్నై విమానాశ్రయం నుంచి వెళ్లే విమాన సర్వీసులను సైతం రద్దు చేశారు. నైరుతి బంగాళాఖాతంలో తుఫాను "ఫెంజాల్" గత 6 గంటల్లో గంటకు 07 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాన్ని కారైకాల్, పుదుచ్చేరి సమీపంలోని మహాబలిపురం మధ్య దాటే అవకాశం ఉందని, నవంబర్ 30 మధ్యాహ్నం సమయంలో గంటకు 70-80 కి.మీ నుండి 90 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, దాదాపు పశ్చిమ వాయువ్య దిశలో కదులుతుందని వాతావరణ శాఖ తెలిపింది. . తుఫాను తీరం దాటే సమయంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసర పనులకు మినహా ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లకుండా సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. అలాగే, చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలు, రాణిపేట్, తిరువణ్ణామలై, వేలూరు, పెరంబలూరు, అరియలూరు, తంజావూరు, తిరువారూర్, మైలాడుతురై, నాగపట్నం జిల్లాలు, హేకరాయ్‌లో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే తిరుపత్తూరు, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, తిరుచిరాపల్లి, పుదుకోట్టై, కరూర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## 'మహా' సంకటం

(మొదటి పేజీ తరువాయి)

**ముంబై, (క్రైమ్ మిర్రర్):** మహా సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది. దేవేంద్ర ఫడ్నవీస్ లేదా ఏక్‌నాథ్ షిండేనా.. సీఎం ఎవరన్నది తేలిపోయే క్రమంలో మహాయుతి మీటింగ్ రద్దవ్వడం%ౌ% షిండే స్వగ్రామానికి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో మహారాష్ట్ర సీఎం ఇంకా ఎవరో తేలలేదు.. కాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం తేదీ మాత్రం ఖరారయ్యింది. డిసెంబర్ 5వ తేదీన మహారాష్ట్ర కొత్త కేబినెట్ ప్రమాణం చేస్తుంది. ముంబై ఆజాద్ మైదాన్ వేదికగా ముఖ్యమంత్రితో పాటు కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారంటూ ప్రకటన విడుదలైంది.. డిసెంబర్ 3వ తేదీన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో సీఎం ఎంపిక జరుగుతుంది. అయితే ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కుతుందా ? లేక అనూహ్యంగా కొత్త నేతకు బీజేపీ అవకాశం ఇస్తుందా ? ఈవిషయంపై క్లారిటీ రావడం లేదు. ఈ తరుణంలో కొత్త పేరు తెరపైకి రావడం, ఆ వ్యక్తి స్వయంగా స్పందించడం హాట్ టాపిక్ గా మారింది. దేవేంద్ర ఫడ్నవీస్‌కు బదులుగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్ర నాయకత్వం మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్‌ను నియమిస్తారని సోషల్ మీడియాలో ఊహాగానాలు వ్యాపించాయి. దీనిపై వెంటనే.. మురళీధర్ మోహోల్ స్పందించారు.. (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన పూణె ఎంపీ ఈ ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితమంటూ కొట్టిపారేశారు. "సోషల్ మీడియాలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నా పేరు ప్రకటనపై ఊహాగానాలు నిరాధారమైనవి.. కల్పితం. బిజెపి నేత, మా నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాయకత్వంలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడింది. మహారాష్ట్ర ప్రజలు కూడా చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చారు.." అంటూ పేర్కొన్నారు..'బీజేపీలో సోషల్ మీడియా ఊహాగానాల ద్వారా కాకుండా పార్లమెంటరీ బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయాలు తీసుకుంటుంది! ఒకసారి పార్లమెంటరీ బోర్డు నిర్ణయం తీసుకుంటే, పార్టీ నిర్ణయమే మాకు సుప్రీం. అందుకే సోషల్ మీడియాలో నా పేరుపై ఊహాగానాలు అర్థరహితం." అంటూ మురళీధర్ మోహోల్ క్లారిటీ ఇచ్చారు. కాగా.. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి 230 స్థానాల్లో భారీ ఆధిక్యం సాధించింది. బీజేపీ 132 సీట్లు గెలుచుకోగా, దాని మిత్రపక్షాలు %-% ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి.

# టీజీఎస్పీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**హైదరాబాద్,నవంబర్ 30:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మొదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

# విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

**కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

**వరంగల్,నవంబర్ 30 (ఆర్ఎన్ఎ):** విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజేపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. ఈ ప్రాంతం అభివృద్ధికి భారీగా నిధులు ఖర్చు చేశాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.

## తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలి

**ఖమ్మం, నవంబర్ 30 (ఆర్ఎన్ఎ):** అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు. అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

# మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

## శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..

## నేటిటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36-50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21-35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.

# తెలంగాణలో చివరి దశకు సమగ్ర కుటుంబ సర్వే

## ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు

## వివరాలను రహస్యంగా ఉంచుతున్న అధికారులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఉపాధి, విద్య, ఆర్థిక, రాజకీయ, కులగణన తుది దశకు చేరుకుంది. ఏ రోజుకు ఆ రోజు ఎన్యుమరేటర్లు ఇళ్లకు తిరిగి వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం వాటిని ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నారు. అలాగే ఇళ్లలో లేని వారికి ఫోన్ చేసి మరీ వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం నిబంధన ప్రకారం సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఉండి నగరంలో సెటిల్ అయిన వారు సైతం ఇక్కడే తమ వివరాలను ఇస్తున్నారు. అందుకు సంబంధించిన ధ్రువ పత్రాలను అందిస్తున్నారు. మ్మడి మెదక్ జిల్లాలో ఐదు పట్టణాలు, 26 గ్రామీణ మండలాలు ఉన్నాయి. ఈ కుటుంబాల వివరాలను సర్వే చేసేందుకు బ్లాకులుగా విభజించారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 నుంచి 175 వరకు కుటుంబాలను కేటాయించి వివరాలు సేకరించే పనిని ఇచ్చారు. కేటాయించిన ప్రకారం ఎన్యుమరేటర్లు వివరాల సేకరించారు. నవంబర్? 6న సర్వే ప్రారంభం కాగా 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసే పనిని ఆపరేటర్లు మొదలు పెట్టారు.ప్యూటర్లు ఎక్కువగా ఉన్న ఇతర కార్యాలయాలు, పాఠశాలల్లోనూ సర్వే డేటా నమోదు ప్రక్రియ చేస్తున్నారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివరాలు బయటకి వెళ్లకుండా రహస్యంగా ఉంచుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాల నమోదు 70% పైగా పూర్తి అయింది. మరో 3 రోజుల్లో సర్వే ఎంట్రీ పూర్తి చేయనున్నారు.

# రక్తపు వాంతులతో కుప్పకూలిన 9వ తరగతి విద్యార్థి

## కొడుకు మృతిపై తల్లిదండ్రుల అనుమానం!

## నిజామాబాద్ నగరంలోని కాకతీయ స్కూల్‌లో ఘటన

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ నగరంలోని కాకతీయ స్కూల్‌లో గుడాల శివజశ్విత్ రెడ్డి(14) అనే తొమ్మిదో తరగతి విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్వల్ప అస్వస్థతకు గురైన శివజశ్విత్ రక్తపు వాంతులతో కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. అయితే తల్లిదండ్రులకు అలస్యంగా సమాచారం ఇవ్వడంతో అనుమానం వ్యక్తమైంది. దీంతో తమ కుమారుడి మరణం సహజ మరణం కాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు తల్లిదండ్రులు. తెలంగాణలో విద్యార్థుల కష్టాలపై ఇప్పటికే దుమారం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌లో స్టూడెంట్ మృతి కలకలం రేపింది. నిజామాబాద్ కాకతీయ విద్యా సంస్థల హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి జశ్వంత్ మృతిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు, బంధువులు. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని, మూడ్రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నా.. తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

## గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు

## నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్,నవంబర్ 30 (ఆర్ఎన్ఎ):** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

# పులి సంచారంతో వణికిపోతున్న ప్రజలు

## ఆసిఫాబాద్ జిల్లాలో 144 సెక్షన్



**ఆసిఫాబాద్, నవంబర్ 30 (ఆర్ఎన్ఎ):** ఆసిఫాబాద్ జిల్లాలో పులి సంచారం గడగడలాడిస్తోంది. గత కొన్నిరోజులుగా పశువుల మందలపై దాడులు చేస్తున్న పులి.. శుక్రవారం ఉదయం ఓ యువతిని చంపేసింది. కాగజ్‌నగర్ మండలం గన్నారంలో ఉదయం 8.30 గంటల సమయంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. దాడి జరిగిన ప్రాంతానికి దగ్గరలోనే పులి సంచరిస్తున్నట్లు నిర్ధరించారు. ఈ నేపథ్యంలో కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆంక్షలు విధించారు. ఈజ్గామ్, నజ్రూల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్, చింతగూడ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు పంట చేలకు, అటవీ ప్రాంతాలకు వెళ్లకుండా 144 సెక్షన్ విధించారు. దాడి చేసిన చోటుకే పులి మళ్లీ వచ్చే అవకాశం ఉందని, అటువైపు ఎవ్వరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలోని అటవీ ప్రాంత గ్రామాల్లో సంచరిస్తున్న పులులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నిత్యం ఎక్కడో చోట పశువుల మందలపై పంజా విసురుతూ దడ పుట్టిస్తున్నాయి. నాలుగేళ్ల క్రితం దహెగాం మండలం దిగడ గ్రామానికి చెందిన విగ్నేశ్‌ను, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మలను, గతేడాది వాంకిడి మండ లం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము ను పొట్టనబెట్టుకోగా, ఆ ఘటనలు మరవకముందే శు క్రవారం ఓ పులి మరో మహిళను బలి తీసుకున్నది. కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (22) .. శు క్రవారం మరో 20 మంది కూలీలతో కలిసి సమీపంలోని చేనులో పత్తి ఏరేందుకు వెళ్లింది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో నిమగ్నం కాగా.. పెద్ద పులి ఒక్కసారిగా మోర్లె లక్ష్మిపై దాడి చేసింది. కూలీలు కేకలు వేయడంతో అది అక్కడి నుంచి వెళ్లిపోయింది. లక్ష్మిని వెంటనే పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జిల్లాలో పులుల దాడుల్లో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందారు. 2020 నవంబర్ 11న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విగ్నేష్ చేపల వేటకు వెళ్లగా, పులి దాడి చేయడంతో మృతి చెందాడు. 2020 నవంబర్ 29న పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పసుల నిర్మల (15) పత్తి ఏరుతుండగా, పెద్ద పులి దాడిచేసి చంపేసింది. అలాగే 2023 నవంబర్ 16న వాంకిడి మండలం ఖానాపూర్‌కు చెందిన రైతు సిడాం భీము తన చేనులో పత్తి ఏరుతుండగా పులి పంజా విసరడంతో మృత్యువాత పడ్డాడు. తాజాగా.. శుక్రవారం గన్నారంలో పత్తి ఏరుతున్న మహిళపై పులి దాడి చేసి చంపడం స్థానికంగా కలకలం రేపుతున్నది.

పాలకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది.




# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ ప్రభావం

## కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## మాంద్యం నుంచి ఒడ్డున పడే చర్యలు శూన్యం

**పా**లకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు మొదలుకుని జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5శాతం మేర నిరుద్యో గం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు

తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు. ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి. సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి.

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు.



# తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం


కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు

ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది. మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

(ఆధ్యాత్మిక చింతన)

## బాధాతప్తులకే భరోసా అవసరం!

**ఎ**ఏదైనా విషయంలో విజయం సాధిస్తే పొగడడం..ఓటమి పాలయితే తెగడడం అన్నది సర్వసాధారణం. అయితే ఓటమి చెందిన వారిని లేదా బాధాతప్తులకు ఓదార్పుతో అండగా నిలవాలి. విజయం సాధించిన వారినే ప్రజలు వెన్నంటి ఉంటారు. అతడిని అంతా తమవారుగా పొగిడేస్తారు. అలా అతడిని అంటిపెట్టుకుని ఎంతోమంది ఉంటారు. అది లోక సహజం. అపజయం పొందిన వ్యక్తికి ఆసరాగా నిలవడమే నిజానికి గొప్ప విషయం. ఆ సమయంలో వ్యక్తపరచే సంఘీభావం ఓటమి పాలైన మనిషికి వెన్నుదన్ను అవుతుంది. తనకు మానసిక ప్రశాంతత ప్రసాదించిన వ్యక్తిని ఎన్నటికీ మరవడు. జీవితమంటే కష్ట సుఖాల పడుగు పేక. బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ భావనకు తొలి మెట్టు. కొంతమంది అకారణంగా మాటల ఈటెలతో ఎదుటివారి మనసును గాయ పరుస్తారు. అది వారి నైజం. శారీరక గాయంలా, మానసిక గాయం బయటికి కనిపించదు గాని ఆలోచనలను అస్థిరపరుస్తుంది. అటువంటివారిని కనిపెట్టి ఉపశమనంగా చెప్పే మాటలు మనసు గాయానికి చల్లదనాన్ని ఇచ్చే లేపనమై కర్తవ్యాసక్తులను చేస్తాయి. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. మానసిక అధైర్యులు ఉంటారు. వారిని కనిపెట్టుకుని ఉండాలి. వీలైనంత వరకు వారితో గడుపుతూ మాటల ఉత్ప్రేరకాన్ని అందిస్తుండాలి. మనసు నెమ్మదించిన మనిషికి ఆకాశమే హద్దు. అలాంటి వారే విజయం సాధిస్తారు.



రైళ్లలో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రద్దీకి తగ్గట్టు రైల్వే శాఖ ఏర్పాట్లు చేస్తోంది. తాజాగా రైల్వే అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుపతికి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. అదనపు రద్దీ క్లియర్ చేయడానికి హిసార్ నుంచి తిరుపతికి రెండు వారంతపు ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. విశాఖపట్నం- సికింద్రాబాద్- విశాఖపట్నం వందేభారత్ రైళ్లకు అదనపు కోచ్‌లను తీసుకురానుంది. హిసార్‌లో బయలుదేరే హిసార్-తిరుపతి వీక్లీ స్పెషల్ (04717) రైలు డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 14 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు ప్రతి శనివారం హిసార్‌లో బయలుదేరుతుంది. మరుసటి రోజు ఆదివారం తిరుపతి చేరుకుంటుంది. తిరుపతిలో బయలుదేరే స్పెషల్ ( 08551) రైలుకు డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచనున్నారు. డిసెంబర్ 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 26, 28, 30, జనవరి 1 తేదీల్లో ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేయనున్నారు. కిరండూల్- విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ ( 08552) రైలుకు డిసెంబర్ 2 నుండి జనవరి 1 వరకు ఒక స్లీపర్ క్లాస్ పెంచుతారు. 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25, 27, 29, 31, జనవరి 2 తేదీల్లో ఒక థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను జత చేస్తారు. డిసెంబర్‌లో దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో భద్రతా పనులు జరుగుతున్నాయి. దీంతో రైళ్లు నంద్యాల - ధోనే - అనంతపురం సాధారణ రూట్‌కు బదులుగా నంద్యాల - యర్రగుంట్ల - గూటి - అనంతపురం మీదుగా మళ్లించనున్నారు. పూరీ నుండి బయలుదేరే పూరీ - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22883) రైలు డిసెంబర్ 6న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను

# రద్దీకి తగ్గట్టు రైల్వేశాఖ ఏర్పాట్లు




తిరుపతి- హిసార్ వీక్లీ స్పెషల్ (04718) రైలు డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 16 వరకు నడుస్తుంది. ఈ రైలు ప్రతి సోమవారం తిరుపతిలో బయలుదేరుతోంది. మరుసటి రోజు మంగళవారం హిసార్ చేరుకుంది. ఈ రెండు రైళ్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర రైల్వే స్టేషన్‌ల్లో ఆగుతాయి. సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య నడిచే (20707) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు కోచ్‌లు జత చేయనున్నారు. ఈ రైళ్లు ప్రస్తుతం 8 కోచ్‌లతో నడుస్తున్నాయి. మరో 8 బోగీలు జత చేయనున్నారు. ఇకనుంచి 16 కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది. సికింద్రాబాద్- విశాఖ మధ్య నడిచే మరో వందేభారత్ రైలు (20833) ప్రస్తుతం 16 బోగీలతో సేవలు అందిస్తోంది. దీనికి మరో 4 జత చేయనున్నారు. దీంతో ఇక నుంచి 20 కోచ్‌లతో సేవలు అందించనుంది. ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి వాల్తేర్ డివిజన్‌లోని విశాఖపట్నం-కిరండూల్ రైళ్లకు స్లీపర్, థర్డ్ ఏసీ ఎకానమీ కోచ్‌ను పెంచింది. విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - పూరీ ఎక్స్‌ప్రెస్ (22884) రైలు డిసెంబర్ 7న మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే స్టాప్‌ను తొలగించారు. హౌరా నుండి బయలుదేరే హౌరా - యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (22831) రైలు డిసెంబర్ 4, 11 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటీ స్టాప్‌లను తొలగించారు. యశ్వంత్‌పూర్ నుండి బయలుదేరే యశ్వంత్‌పూర్ - హౌరా ఎక్స్‌ప్రెస్ (22832) రైలు డిసెంబర్ 6, 13 తేదీల్లో మళ్లించిన మార్గంలో నడుస్తుంది. ధోనే, గూటీ స్టాప్‌లను తొలగించారు. ప్రజలు, ప్రయాణికులు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా ప్రయాణాలు చేసుకోవాలని గుంతకల్ రైల్వే డివిజన్ అధికారులు సూచించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 1-12-2024




# మండల అభివృద్ధికి కృషి చేస్తా

## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

### పలు రోడ్లు, భవన నిర్మాణాల పనులకు శంకుస్థాపనలు



వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలంలోని మారుమూల ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం(ప్లే స్కూల్) దేశానికే ఆదర్శమని భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మండలంలో పలు రోడ్లు, భావన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపనలు చేసి అన్నారు. మండలంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర, పంచాయతీరాజ్ అధికారులు, మండల అధికారులతో కలసి పలు అంతర్గత సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలో నూతనంగా వివాహమైన 18 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో 15 కోట్లతో వాజేడునాగారం నుండి పాయబాట్ల గ్రామానికి రోడ్డును మంజూరు చేసుకోవడం జరిగిందని, రానున్న కాలంలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి మరిన్ని రోడ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని, మారుమూల ప్రాంతమైన వాజేడు మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేదవారికి లోటును తీర్చే విధంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అక్షరాభ్యాసం, సీమంతం కార్యక్రమాలను ఘనంగా ఓవేడుకల నిర్వహించడం చాలా అభినందనీయమని, అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం(ప్లే స్కూల్) దేశానికే ఆదర్శమని, తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చదివించాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 0-3 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్య బోధన అందించడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని విధాల మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతున్నాయని, అందులో భాగంగానే ఈ నూతన భవన నిర్మాణాలను నిర్మించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందుతున్న ఉచిత విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, అంగన్వాడి కేంద్రాల పరిధిలోని ఎస్ ఏ ఎం, ఎంఏఎం పరిధిలోఉన్న పిల్లలను సాధారణ స్థాయికి తీసుకువచ్చేలా అంగన్వాడి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సౌకర్యాలను ప్రతి లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీడీఓ విజయ, డిసిఓ సర్దార్ సింగ్, ఎంపీఓ శ్రీకాంత్, డీటి రాహుల్ చంద్ర వర్మ, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారు కుమార్, వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం సభ్యులందరూ ఏకతాటిపై ఉండి నూతన భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయం

### ముదిరాజ్ సంఘం సభ్యులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తా.... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**కూకట్‌పల్లి, నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇంద్రా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణాన్ని శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ లో ముదిరాజ్ సంఘ సభ్యులందరూ కలిసి కట్టుగా పట్టుదలతో భవన నిర్మాణానికి కృషి చేయడం ఆనందంగా ఉందని, ఈ మేరకు సంఘ సభ్యులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇంద్రానగర్ లో ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన కోసం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి యు. స్వామి, సలహాదారులు బంగారయ్య, పిట్ల రాజు, రాజులు, స్వాతి ముదిరాజ్, మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట...

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..:



**కూకట్‌పల్లి, నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన శుభసందర్భంగా రాంనరేశ్ నగర్ కాలనీ వాసులు పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాం నరేష్ నగర్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, రోడ్డు పనులు పూర్తవడం చాలా సంతోషకరమైన విషయం అని, రాం నరేష్ నగర్ కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అదేవిధంగా కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లు త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీ లలో నెలకొన్న అన్ని సమస్యల ను త్వరలోనే పరిష్కరిస్తానని, సీసీ రోడ్ల ఏర్పాటు కు కృషి చేస్తానని, త్వరలోనే కాలనీ లలో పర్యటిస్తానని పేర్కొన్నారు. కాలనీల లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులదరి కృషి తో ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, చాట్ల రవి, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్‌పల్లి, నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా దెబ్బతీయాలని బీఆర్ఎస్ నేతలు ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్రలకు, అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేల కొనుగోలు ఫాం హౌస్ కుట్ర వర్క్ ఔట్ కాలేదని ఇప్పుడు కేసిఆర్ ఫార్మ్ హౌస్ లో కూర్చుని గురుకులాల్లో కొందరితో గులాబీ నేతలు కుమ్మక్కై ఫుడ్ పాయిజన్ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గురుకులాల సెక్రెటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నప్పుడు అద్దె భవనాలన్నీ ఆయన అనుచరులవే అని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అసలు గురుకులాల బాట ఎందుకు పట్టారో చెప్పాలని డిమాండ్ చేసారు. మీ కుట్రలతో విద్యార్థుల ఉసురు పోసుకోవద్దని ప్రవీణ్ కుమార్ ను హెచ్చరించారు. ప్రవీణ్ కుమార్ ను కేసీఆర్, కేటీఆర్ లు పావుగా వాడుకుంటున్నారని, పెద్ద దొర, చిన్న దొర కుట్రలకు బలి కావద్దని, ప్రభాకర్ రావు విదేశాల్లో తలదాచుకున్నట్లు ప్రవీణ్ కుమార్ ఆ పరిస్థితి వస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎంతో మంది విద్యార్థులు చనిపోయారని, కనీసం వారి గురించి వాళ్ళ కుటుంబాల గురించి పట్టించుకోలేదు, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో మెస్ చార్జీలు అద్దెలు చెల్లించని వాళ్ళు ఇప్పుడు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని గురుకులాలు ఒకేచోట ఉండాలని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రభుత్వం తీసుకొస్తుంటే బీఆర్ఎస్ ఫుడ్ పాయిజన్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో మేస్ చార్జీలు పెంచాము సౌకర్యాలు పెంచాము పేద వర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఈ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెస్తూ వారి అభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న ఘటనల వెనుక ఉన్న కుట్రలను బయటకు తీసి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# కిరణ్ కుమార్ గండికోట ఔదార్యం..

### ఫుట్ పాత్ పై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్):** కొత్తగూడెం పట్టణంలో అనాథలకు కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 150 దుప్పట్లు, 50 స్వెటర్లు ఉచితంగా పంపిణీ చేశారు.


బస్టాండ్, రైల్వేస్టేషన్ తో పాటు ఫుట్ పాత్ లపై జీవనం సాగిస్తున్న పేదలకు దుప్పట్లు అందించారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్భాగ్య పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ సూరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో ఫుడ్ పాయిజన్,వరుస ఘటనలపై ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ సందర్భంగా శనివారం నూతనకల్ మండలంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు మండల నాయకులు ఉప్పుల మణికుమార్ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం పరిపాలన లోపం అని విద్య శాఖలో నిధులు కేవలం 8%నిధులు బడ్జెట్లో కేటాయించడం దుర్మార్గమని అన్నారు. అందుకనే ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నాయని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థినిలకు మరుగుదొడ్ల సమస్య కీలకంగా ఉందని చలికాలంలో విద్యార్థినీలకు ఆశ్రమ పాఠశాలల్లో దుప్పట్లు కూడా అందించలేదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు అట్లనే మిగిలిపోయాయనీ తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని బడ్జెట్లో అధిక కేటాయించాలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, నిఖిల్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు




**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామ సమీపంలో రోడ్డుపై మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాలు మండలంలో కలకలం రేపుతున్నాయి. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు గ్రామానికి చెందిన ఉయిక రమేష్, ఉయిక అర్జున్ అనే అన్నదమ్ములను గొడ్డలితో నరికి చంపి పొట్టన పెట్టుకున్నారంటు మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట వాజేడు మండలం చెరుకూరు గ్రామ సమీపంలోని రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి కరపత్రాలు విడిచి వెళ్లినట్టు తెలుస్తుంది. మావోయిస్టుల స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలైపోతున్నారని, మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని వదిలిన కరపత్రాలలో ప్రశ్నించారు. మాట వినని ప్రతి గిరిజన బిడ్డ పోలీస్ ఇన్ ఫార్మరేనా అని, అమాయక గిరిజన పేద ప్రజల ప్రాణాలు తీయడమే మీ ఉద్యమమా అని, ఆదివాసులను అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 1-12-2024

# తెలంగాణ ఉద్యమంలో పనిచేయలేదు....

## ఉద్యమకారుల గురించి తనకేమి తెలియదు...

## తెలంగాణ ఉద్యమకారుల గురించి నిజం ఒప్పుకున్న ఎమ్మెల్యే....

## కెసిఆర్ ను మరోమారు సీఎం చేద్దామని పగటి కలలు కంటున్న ఎమ్మెల్యేలు...

## ఎ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...



**బాలానగర్, నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్):** పది సంవత్సరాల తరువాత కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొట్టమొదటి సారిగా నిజాన్ని నిర్భయంగా ఒప్పుకున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పని చేయలేదని మీరే వాస్తవం ఒప్పుకున్నారని, అదీ దుందిగల్ లో జరిగిన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దీక్షా దివాస్ కార్యక్రమంలో నిండు సభలో ఉద్యమకారుల గురించి ఏమీ తెలియదు అన్నారని, ఉద్యమకారులకు తెలుసు, మాకు తెల్వదుని అన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ సేవలు ఇక అవసరం లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. గ్రేటర్ హైదారాబాద్ నగరంలోని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎపుడు కాంగ్రెస్ పార్టీలో చెరుదామా అని ఉవ్విళ్ళు ఊరుతున్నారని గుర్తుచేశారు. ఇండ్లు కూల గొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెరువులు, కుంటలు, నాలా లు అని ఏవీ చూడకుండా బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ప్రభుత్వ స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేశారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల అక్రమాలను మాత్రమే కూలగొడుతుందని తెలిపారు. నువ్వు గద్దె దించలేవు, మీ పార్టీ పోరాడదని ఎద్దేవా చేశారు. మేడ్చల్ జిల్లాలో ఏ ఒక్క బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీలు మారరు అని నువ్వు ఎలా చెబుతావు, నువ్వే రేపో, మాపో కాంగ్రెస్ పార్టీలో చెరబోతున్నావు, నీవు ఇచ్చిన హామీలు చెల్లవు, అయినా ఒక ఎమ్మెల్యే పార్టీ మరాలనుకుంటే ఆయన ఇష్టం, మారతాడు మారాడు, మీరు చెబితే పార్టీ మారడా...? మీరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉండి టిఆర్ఎస్ పార్టీ లోకి ఎలా మరావో చెప్పాలని ఎద్దేవ చేశారు. కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రిని చెద్దామన్నది బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కంటున్న పగటి కలలు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఆనాటి నుండి అన్యాయమే జరుగుతుందని, ఉద్యమకారుల విషయంలో మీరు ఏనాడు కీలక పాత్ర పోషించావో ఒక్కసారి సెలవివ్వండి అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ ఒక్కటవుడు దేవుడెరుగు, కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు చేరదీసిన పార్టీ... మూర్కత్వమైన పార్టీ బిఆర్ఎస్ పార్టీఅని అన్నారు. కాంగ్రెస్ గద్దె ఎక్కడానికి లోలోపల సిద్ధం అవుతున్నావు అని జోస్యం చెప్పారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎత్తులు..జిత్తులు నియోజకవర్గంలోని అమాయక ప్రజలకు తెలియవని, మా కాంగ్రెస్ పార్టీ నేతలకు తెలుసునని తెలిపారు.

# ప్రజా పాలన విజయోత్సవాలు



**కోదాడ రూరల్ న్యూస్ కాపుగల్లు, నవంబర్ 30( క్రైమ్ మిర్రర్ ):** ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ,రైతుల పండుగ కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ,నీటిపారుదల మరియు పౌరసరఫరా శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్లకు రైతులు తెలుగు అభినందనలు తెలియజేసినారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ శ్రీ నలజాల శ్రీనివాసరావు గారి నేతృత్వంలో రైతుల పండుగ సందర్భంగా సంఘ కార్యాలయంలో ఘనంగా రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ నలజాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ మా పిఎసిఎస్ సంఘ సభ్యులై అర్హులైన రైతులకు సుమారు 2 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని , మిగతా మాఫీ వ్యవసాయశాఖ అధికారులు,కుటుంబ నిర్ధారణ సర్వేలో రెండు లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉన్నదని, తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు గాను వడ్లు కొనుగోలు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు మేలు చేయడం జరుగుతుందని,రైతు పంట బీమా ద్వారా పంట నష్టపోయిన రైతులకు బ్యాంకు ఖాతా ద్వారా 30 రోజుల్లో బీమా డబ్బులు బదిలీ చేయడం జరుగుతుందని,వ్యవసాయానికి అవసరమైన వస్తువుల కొనుగోలుపైన,వ్యవసాయ ఉత్పాదకాలపైన దిగుమతి జిఎస్టి తొలగించి రైతులకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని, వానకాలం సీజన్ లో మా పిఎసిఎస్ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేసి , వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు ఒకటి రెండు రోజులలోనే జమ చేయడం జరిగిందనీ,రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు ప్రభుత్వం ఎలాంటి కొరత లేకుండా అందజేస్తుందని,వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి గారు జిల్లా సహకార అధికారులతో , జిల్లా వ్యవసాయ అధికారులతో , జిల్లా మార్కెటింగ్ అధికారులతో అలాగే జిల్లా కలెక్టర్ గారితో నిత్యం సమీక్షలు జరుపుతూ ఎలాంటి ఇబ్బందులు జరుగకుండ కొనుగోలు,దిగుమతి, రైతుల ఖాతా లో నగదు జమలు చేపిచ్చుటకు కృషి చేసినందుకు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి గారు డైరెక్టర్ రవిగారు , కార్యదర్శి షేక్ మౌలాలి గారు సుందర్ రావు గారు అంజిరెడ్డిగారు తిరుపతయ్య గారు సైదా భీక్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి: కొండమడుగు నరసింహ



**చౌటుప్పల్ నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్ ):** సిపిఎం కురోజు, రోజుకు ప్రజానికం ఆదరిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. శనివారం చౌటుప్పల్ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ...డిసెంబర్ 15న యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.డిసెంబర్ 15న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ కోరారు. అనేక ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 15 16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీనిని ప్రజలు,మేధావులు, ప్రజాతంత్ర వాదులు ఆదరిస్తున్నారని వారు అన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకం అవుతూ వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించడంలో సిపిఎం ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, దోడ యాదిరెడ్డి, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, బోడ భాగ్య, గంటేపాక శివ, రాగిరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, బత్తుల దాసు పాల్గొన్నారు.

# భయపెడుతున్న పులి ..ఇప్పటికీ ఒకరి మృతి మరొకరి పై దాడి!

## పులిని బంధిచేదుకు అధికారుల యత్నం .. పరిసర గ్రామాల ప్రజల అప్రమత్తం గా ఉండాలం టు న్న అధికారులు



**మంచిర్యాల ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి ప్రజలను భయపెడుతోంది ఇప్పటికేపులి దాడిలోమహిళ మృతిచెందగా . తాజాగా సిర్పూర్ టీ మండలం దుబ్బగూడా గ్రామ శివారులో ఓ రైతుపై పులి దాడి చేసి గాయపరిచింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురేశ్ అనే రైతు గ్రామ శివారులోని పత్తి చేనులో పత్తి ఏరుతుండగా అకస్మాత్తుగా పులి దాడి చేసి గాయపరిచింది. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. పులిసంచారంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతు న్నారు. దీంతో ఫారెస్ట్ఆఫీసర్లు అల్టర్అయ్యారు. దాడి జరిగిన ఏరియాల్లోనే పులి సంచరిస్తు న్నట్లుగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం ఈ క్రమంలో ఆయా ఏరియాల్లో పులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగజ్ నగర్ కారిదార్లో అటవీశాఖ హై అలర్ట్ ప్రకటించింది. ఈద్దాం, సర్జాల్నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబునగర్ ఏరియాలను అప్రమత్తం చేశారు. మొత్తం 15 గ్రామాల్లో పులి కోసం ఫారెస్ట్ ఆఫీసర్లు సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. అటవీ సమీప ప్రాంతాల్లో పొలం పనులకు వెళ్లద్దని సూచించారు.ఇదేం కొత్త కాదు ఈ ప్రాంతం లో గతం లో జంతువుల దాడిలో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది..

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...

**కూకట్పల్లి, నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ నగర్లో నివాసం ఉండే బూటన్ దేవి కి మంజూరైన (60,000) వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివకుమార్, మాచర్ల విష్ణు లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణనకు మద్దత్తు ఇవ్వకుండా, మాలాల సింహ గర్జనకు సహకారిస్తున్న కేసీఆర్, కేటీఆర్: ఓయూ జేఏసీ, టీఎస్ జెఎసి చైర్మన్ సోంపంగి అఖిల్

## హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీ,



**సూర్యాపేట జిల్లా కోదాడ ... నవంబర్ 30 క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వకుండా, కేసిఆర్, కేటీఆర్ మాలాల సింహ గర్జన కు మద్దతు ఇస్తున్నా రాని ఓయూ జేఏసీ, టీఎస్ జెఎసి చైర్మన్ సో%శీ%పంగి అఖిల్ ఆరోపించారు. డిసెంబర్ ఒకటో తేదీన జరగబోయే మాలల సింహగర్జన వెనక కేసీఆర్ కేటీఆర్ కుట్ర ఉందని అన్నారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వర్గీకరణ అడ్డుకుంటున్న బి ఆర్ఎస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఎవరు ఎవరిని కుట్రలు చేసినా సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు

# అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**చౌటుప్పల్ నవంబర్ 30 (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల వలిగొండ రోడ్ లో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శనివారం 10వ, రోజు పిల్లలమర్రి యాదగిరి- సువర్ణ కుమార్తె మాధురి కుమారుడు నరేష్, సుర్కంటి రాజిరెడ్డి -అనురాధ దంపతులు ,తమ్మకొండ ప్రసన్న లక్ష్మి లు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ... అన్న ప్రసాద పోషకులకు అష్టైశ్వర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తొర్పునూరి నరసింహ గౌడ్, సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్ ,ఐతగొని శ్రీను గౌడ్, సొప్వాజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు, మారగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మలిగె రవి, ఉప్కగుల శ్రీశైలం గౌడ్ ,మేకల అనిల్, దేశగొని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్ ,చెరకు రాకేష్ గౌడ్, మలిగె సాయి, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ ,మాదగోని స్వామి, హర్ష గౌడ్, ఆప్పిడి శేకర్ రెడ్డి ,శివ ,ఆందోజు సన్నిత్ చారి, చెవగోని శ్రవణ్, సురేష్, శ్రీకాంత్, గుండు రాజు, గంట నరేందర్, సాగర్, ఉష్కాగుల బోసు, భాను కొండ శశి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీ దెబ్బకు దిగివచ్చిన పాకిస్తాన్.. 'హైబ్రిడ్ మోడల్'కు ఓకే!.. కానీ..

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) దెబ్బకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) దిగివచ్చినట్లు తెలుస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ-2025 విషయంలో ఎట్టకేలకు హైబ్రిడ్ విధానానికి అంగీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఐసీసీ ప్రతిపాదనకు పీసీబీ ఒప్పుకొన్నప్పటికీ కొన్ని షరతులు విధించినట్లుగా సమాచారం.కాగా వన్డే ఫార్మాట్లో జరిగే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులను పాకిస్తాన్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సొంతగడ్డపై మెగా టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగాలని పాక్ భావించింది. టీమిండియా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్‌లతో కలిసి టోర్నమెంట్ బరిలో దిగాలని ఉవ్విళ్లూరింది.

**పీసీబీకి ఐసీసీ అల్టిమేటం**

అయితే, భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియాను పాకిస్తాన్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీసీఐతో పాటు భారత విదేశాంగ శాఖ కూడా స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకువెళ్లిన బీసీసీఐ.. హైబ్రిడ్ విధానాన్ని అమలు చేయాలని కోరింది. ఈ క్రమంలో ఐసీసీ ఈ విషయం గురించి పీసీబీకి చెప్పగా.. ఇందుకు పాక్ బోర్డు ససేమిరా అంది.మరోవైపు.. భారత్ కూడా ఆటగాళ్ల భద్రతను పణంగా పెట్టలేమని ఐసీసీకి గట్టిగానే చెప్పింది. ఈ క్రమంలో శుక్రవారం ఐసీసీ పెద్దలు పాక్‌తో ఇతర దేశాల బోర్డులతో వర్చువల్‌గా సమావేశం ఏర్పాటు చేశారు. అయితే, పాకిస్తాన్ మాత్రం తగ్గేదేలే అన్నట్లు మొండివైఖరి ప్రదర్శించగా.. ఐసీసీ కఠినంగా వ్యవహరించకతప్పలేదు.





## సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీ.. సెమీస్‌కు సింధు

### అదరగొట్టిన లక్ష్యసేన్, ఉన్నతి

లక్నో: గత రెండేండ్లుగా బీడబ్ల్యూఎఫ్ టైటిల్ వేటలో ఉన్న పీవీ సింధు ఆ కొరతను తీర్చుకునే దిశగా కీలక ముందడుగు వేసింది. లక్నోలో జరుగుతున్న సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో ఆమె సెమీఫైనల్స్‌లోకి అడుగుపెట్టింది. ప్రిక్వార్టర్స్‌లో కష్టమ్మీద నెగ్గిన 18వ ర్యాంకర్ సింధు.. శుక్రవారం ఇక్కడ జరిగిన క్వార్టర్స్‌లో 21-15, 21-17తో డై వాంగ్ (చైనా)పై గెలిచింది.48 నిమిషాల్లో ముగిసిన ఈ పోరులో సింధు.. అంతగా అనుభవం లేని చైనా అమ్మాయిపై అలవోక విజయం సాధించింది. సెమీస్‌లో ఆమె భారత్‌కే చెందిన ఉన్నతి హుడాతో అమీతుమీ తేల్చుకోనుంది. మరో క్వార్టర్స్‌లో ఉన్నతి 21-16, 21-9తో ఇషికా జైస్వాల్ (యూఎస్ఏ)ను ఓడించి సింధుతో పోరుకు సిద్ధమైంది.ఇక పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-8, 21-19తో మీరబ లువాంగ్(భారత్)ను ఓడించి సెమీస్‌లోకి ప్రవేశించాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో జోడీ, మహిళల డబుల్స్‌లో రెండో సీడ్ త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయం సైతం సెమీస్‌కు అర్హత సాధించాయి.

## టీమిండియాతో రెండు టెస్టు.. ఆస్ట్రేలియాకు భారీ షాక్



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా మధ్య రెండో టెస్టు డిసెంబర్ 6 నుంచి ఆడిలైడ్ వేదికగా జరగనుంది. ఈ పింక్‌బాల్ టెస్టులో గెలిచి తమ ఆధిక్యాన్ని పెంచుకోవాలని టీమిండియా భావిస్తుంటే.. ఆసీస్ మాత్రం తిరిగి కమ్‌బ్యాక్ ఇవ్వాలని తమ అస్త్రశస్త్రాలను సిద్దం చేసుకుంటుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఆసీస్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా రెండో టెస్టుకు దూరమయ్యాడు. హేజిల్‌వుడ్ ప్రస్తుతం పక్కటెముకుల గాయంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే ఆసీస్ జట్టు మేనేజ్‌మెంట్ అతడికి విశ్రాంతి ఇచ్చింది.

**పెర్త్‌లో అదుర్స్..**

కాగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఓటమి పాలైనప్పటికి.. హాజిల్ వుడ్ మాత్రం అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. తొలి టెస్టులో మొత్తంగా 5 వికెట్లు హాజిల్ వుడ్ పడగొట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 150 పరుగులకు ఆలౌట్ కావడంలో వుడ్‌ది కీలక పాత్ర.

**అబాట్, డాగెట్‌లకు పిలుపు..**

కాగా హాజిల్‌వుడ్ రీప్లేస్‌మెంట్స్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. పేసర్లు సీన్ అబాట్, బ్రెండన్ డాగెట్‌లకు జట్టులోకి తీసుకున్నారు. అయితే వీరిద్దరూ జట్టులోకి వచ్చినప్పటకి ప్లేయింగ్ ఎలెవన్‌లో మాత్రం స్కాట్ బోలాండ్‌కే చోటు దక్కే అవకాశముంది.

# వీళ్లు మాకొద్దు

## పృథ్వీ షా, శార్దూల్‌ను పట్టించుకోని ఫ్రాంచైజీలు.. కెరీర్ ముగిసినట్టేనా!





**రెండ్రోజుల క్రితం జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ వేలంలో 577 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా వారిలో 182 మందిని ఫ్రాంచైజీలు తీసుకున్నాయి. అమ్ముడుపోని ఆటగాళ్లు 395. వీరిలో భారత్ తరఫున ఆడటమే గాక ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన పలువురు ఆటగాళ్లకు ఈసారి వేలంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఇందులో ప్రముఖంగా వినిపిస్తున్న పేర్లు పృథ్వీ షా, శార్దూల్ ఠాకూర్, డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్, మయాంక్ అగర్వాల్, సర్ఫరాజ్ ఖాన్. వార్నర్ రిటైర్మెంట్ ప్రకటించగా కేన్ మామ, మయాంక్ వంటి వాళ్లు పొట్టి ఫార్మాట్‌కు సరిపోరని ఇప్పటికే స్పష్టమైంది. కానీ అందర్నీ ఆశ్చర్యపరిచింది షా, శార్దూల్‌ను ఫ్రాంచైజీలు పట్టించుకోకపోవడమే. మరి ఈ ముంబైకర్ల కెరీర్ ముగిసినట్టేనా?**

**షా.. చేజేతులా!**

టాలెంట్‌కు కొదవ లేదు. టెక్నిక్‌కు తిరుగులేదు. దూకుడు కావాల్సినంత ఉంది. అండర్ -16 క్రికెటర్‌గా ఉన్నప్పుడే ఓ డివిజన్ మ్యాచ్‌లో 546 పరుగులు చేస్తే భారత క్రికెట్‌కు మరో సచిన్ దొరికేసినట్టే అన్న ప్రశంసలు. టెక్నిక్, దూకుడులో సెహ్వాగ్‌ను తలపిస్తున్నాడని పొగడ్తలు.. దేశవాళీలో పరుగుల వరద పారించి 2018లో అండర్-19 వరల్డ్ కప్ గెలిపించిన సారథి షా.. భారత క్రికెట్‌లో ఆగమనమే ఓ సంచలనం. ఆ ఏడాది అతడు ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ నమోదు చేయడంతో షా పేరు మార్మోగిపోయింది. ఐపీఎల్‌లో కూడా ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మెరుపులు మెరిపించడంతో ఇక అతడికి తిరుగేలేదన్నారు విమర్శకులు. కానీ ఆ తర్వాత షా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. 2019లో నిషేధ ఉత్ప్రేరకాలు వాడినందుకు గాను అతడిపై 8 నెలల నిషేధం పడింది.ఆ తర్వాత దేశవాళీలలో మళ్లీ నిరూపించుకున్నా తిరిగి జాతీయ జట్టులో చోటు సంపాదించలేకపోయాడు. ఇక 2023లో ముంబైలో ఓ యూట్యూబర్‌తో సెల్ఫీ వివాదం షా కెరీర్‌ను మరింత అధమ స్థాయికి దిగజార్చింది. 2023 ఐపీఎల్‌లో 106 రన్స్ మాత్రమే చేసిన అతడు.. గత సీజన్‌లో 8 మ్యాచ్‌లలో 198 పరుగులు మాత్రమే చేశాడు. పేలవ ఫామ్, వివాదాలకు తోడు క్రమశిక్షణారాహిత్యం షాను నిండా ముంచింది. ఈ ఏడాది రంజీ సీజన్‌కు ముందు ఫిట్‌నెస్ (అధిక బరువు కారణంగా) లేదని ముంబై రంజీ జట్టులో చోటు కోల్పోయిన షాను వేలంలో (కనీస ధర రూ. 75 లక్షలు) కొనుగోలు చేయడానికి ఒక్కటంటే ఒక్క ఫ్రాంచైజీ ముందుకు రాలేదు. ఒకప్పుడు మరో సచిన్ అవుతాడనుకున్న ఈ 25 ఏండ్ల ముంబై కుర్రాడు.. మరో కాంబ్లి అయ్యే ప్రమాదంలో ఉన్నాడని, ఇకనైనా మేలుకోకుంటే భారత క్రికెట్‌లో అతడి కథ ముగిసినట్టేనని హెచ్చరించేవాళ్లూ లేకపోలేదు.



**'ఇంపాక్ట్ ప్లేయర్' శార్దూల్‌ను ముంచిందా?**

షాతో పాటు వేలంలో శార్దూల్ అమ్ముడవకపోవడమూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. 2022 వేలంలో ఈ ముంబై పేస్ ఆల్‌రౌండర్‌పై ఢిల్లీ ఏకంగా రూ. 10చాలా ఫ్రాంచైజీలు ఈ నిబంధనను అడ్డుపెట్టుకుని సిక్సర్లు బాదే బ్యాటర్‌ను, వికెట్లు తీసే బౌలర్‌ను చాకచక్యంగా ఉపయోగించుకుంటున్నాయి. ఆల్‌రౌండర్లకు ఈ నిబంధన శరాఘాతమైందని కొంతకాలంగా వాదనలు వినిపిస్తుండగా తాజా వేలంలో అది నిజమేనని తేలింది. డారిల్ మిచెల్, మోయిన్ అలీ వంటివాళ్లపై ఫ్రాంచైజీలు శీతకన్ను వేశాయి. యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా ఒకదశలో ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడానికి ముందుకురాలేదు.

GHMC

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

## ఇద్దరు గగనయాన యాత్రికులకు ప్రాథమిక శిక్షణ

**బెంగుళూరు, (క్రైమ్ మిర్రర్):** అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు. అంతరిక్షంలో ఏర్పడే అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తొలి దశ శిక్షణలో తెలిపారు.





## ఎంపీ హెూదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ


### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరువనంతాపురం,(క్రైమ్ మిర్రర్):** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హెూదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## ఫెంగల్ తుఫాను కారణంగా భారీ వర్షాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి. బలమైన ఈదురుగాలులతో కురుస్తున్న భారీ వర్షాలకు విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం సాయంత్రం 7 గంటల వరకూ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఇండిగో సహా పలు విమాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## బంగ్లాలో ఇస్కాన్ అకౌంట్లు ఫ్రీజ్



**ఢాకా,(క్రైమ్ మిర్రర్):** ఇస్కాన్‌తో లింకున్న 17 అకౌంట్లను 30 రోజుల పాటు ఫ్రీజ్ చేయాలని బంగ్లాదేశ్ అధికారులు ఆదేశించారు. మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశద్రోహం కింద అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్‌నెస్‌ను బ్యాన్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. ఇస్కాన్‌కు చెందిన బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని కోరుతూ వివిధ బ్యాంకులను బంగ్లాదేశ్ ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఆదేశించింది. అక్టోబర్ 30వ తేదీన కృష్ణదాస్‌తో పాటు మరో 19 మందిపై చాటోగ్రామ్ కొత్వాల్ పోలీసు స్టేషన్‌లో దేశద్రోహం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. చాటోగ్రామ్ మార్కెట్ ప్రాంతంలో హిందువులు ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఢాకాలోని హజ్రత్ షాజలాల్ ఎయిర్‌పోర్టులో దాస్‌ను అరెస్టు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు.

## వాయు కాలుష్యం నుంచి తెరుకోని ఢిల్లీ

**ఢాకా,(క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీనికి తోడు ఉష్ణోగ్రతలు కూడా పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు ఢిల్లీ వాసులు గజగజ వణికిపోతున్నారు. వరుసగా మూడోరోజు ఢిల్లీలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ 9.8 డిగ్రీల సెల్సియస్‌తో ఈ సీజన్‌లో రెండో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఢిల్లీలో గాలినాణ్యత చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శనివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 349గా నమోదైంది. అలిపూర్‌లో 351, బురారీ క్రాసింగ్ వద్ద 351, డీటీయూ వద్ద 377, ఐటీవో ప్రాంతంలో 328గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. వాయు కాలుష్యంతోపాటు ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. కన్నాట్ ప్రాంతం, ఇండియా గేట్, ఆనంద్ విహార్ ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు



**నేమకల్లు,(క్రైమ్ మిర్రర్):** అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా నేమకల్లులో ఇంటింటికి పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. వితంతువు రుద్రమ్మ ఇంటికెళ్లిన సీఎం ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబసభ్యులతోనూ మాట్లాడారు. అనంతరం రుద్రమ్మకు స్వయంగా సీఎం పెన్షన్ అందించారు. ఇల్లు లేదని రుద్రమ్మ చెప్పడంతో వారికి వీలైనంత త్వరగా స్థలం కేటాయించి ఇల్లు కట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి సీఎం చంద్రబాబు వెళ్లారు. భాగ్యమ్మ కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భాగ్యమ్మకు దివ్యాంగ పింఛను 15 వేల రూపాయలను అందించారు. నేరుగా ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు తమ గ్రామానికి రావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.పింఛన్ల పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పింఛను ఎక్కువగా ఇచ్చే రాష్ట్రం మనదేనని తెలిపారు. పింఛన్ల కింద 5 నెలల్లో రూ.18వేల కోట్లు ఇచ్చామని పెంచిన పింఛన్లు ఏప్రిల్ నుంచి ఇచ్చామని తెలిపారు. పింఛను 3 నెలలకోసారి తీసుకునే సౌకర్యం కల్పించామని అన్నారు. లబ్ధిదారుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఇలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల్లో ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. రాయదుర్గం వెనకబడిన ప్రాంతమని ఈ నియోజకవర్గం ఏడారిగా మారకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హంద్రీనీవాపై రూ.4,500 కోట్లు, రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టామని సీఎం వివరించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కష్టపడి పనిచేసి సంపద పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకున్నారని సిలిండర్‌కు చెల్లించిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లు ఇసుక దొరక్క లక్షల మంది కూలీలు ఉపాధి కోల్పోయారని ఇక ఇసుక విషయంలో ఎవరు అడ్డువచ్చినా ఊరుకునేది లేదని చంద్రబాబు అన్నారు.నా విజన్ వల్ల దేశంలోనే నెంబర్‌వన్ నగరంగా హైదరాబాద్ తయారైందని సీఎం అన్నారు. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్‌వన్ రాష్ట్రంగా మారాలన్నారు. ప్రపంచాన్ని శాసించే శక్తియుక్తులు మన పిల్లలకున్నాయని, పిల్లలను చదివించాలి, వారిలో నైపుణ్యాలు పెంచాలని సూచించారు. స్థానిక సంస్థల్లో పోటీకి పిల్లల నియంత్రణ చట్టం తీసేశామని తెలిపారు. చదువుకున్న యువతే మన రాష్ట్రానికి పెద్ద ఆస్తి అని చంద్రబాబు అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో విచ్చలవిడిగా దోచుకున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు.

## నాగార్జున వర్సిటీలో హాస్టల్? భోజనంలో పురుగులు

### విచారణ కోసం ప్రత్యేక కమిటీ నియమించిన రాష్ట్ర ప్రభుత్వం

**గుంటూరు, (క్రైమ్ మిర్రర్):** గుంటూరు జిల్లా ఏఎన్‌యూలో విద్యార్థినుల ఆందోళనపై నిజాలు తెలుసుకునేందుకు ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం కమిటీ నియమించింది. తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి రవీంద్రారెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలితో నియమించిన కమిటీ విశ్వవిద్యాలయంలో పర్యటించింది. కమిటీ సభ్యులు ఇన్?ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. వసతి గృహంలోని మెస్?లో విద్యార్థినులతో చర్చించారు. సిబ్బంది అశ్రద్ధ వల్లే విద్యార్థినులకు నాణ్యతలేని ఆహారం పెడుతున్నారని ప్రాథమికంగా గుర్తించామని విచారణ అధికారిణి సంజనా సిన్హా చెప్పారు. ఆదివారం మరోసారి కేవలం విద్యార్థినిలతో చర్చించిన తర్వాత సోమవారం ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. మరోవైపు ఈ ఘటనలో ఇద్దరు సిబ్బందిని సస్పెండ్ చేశామని వీసీ గంగాధర్ చెప్పారు. చీఫ్ కుక్, సహాయ కుక్?లను సస్పెండ్ చేశామన్నారు. అదే విధంగా బయటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకే విద్యార్థినిలు ఆందోళన చేశారని వీసీ గంగాధర్ అన్నారు. ఆహారంలో పురుగులు, కప్ప వచ్చినట్లు ఆధారాలులేవని అంటూ ఒకసారి, కేవలం పురుగులు మాత్రమే వచ్చాయని మరోసారి మాట మార్చారు.

## బస్సులో యాసిడ్‌తో దాడి... ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో మహిళలపై దాడులు కలవరానికి గురి చేస్తున్నాయి. విశాఖపట్నంలో ఓ అగంతకుడు బస్సుపై యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులకు గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విశాఖ కంచెరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సుపై గుర్తు తెలియని వ్యక్తి బస్ ఎక్కి తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌తో మహిళలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులపై పడిందని విశాఖ పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడ్డ మహిళలను ఊర్వశి జంక్షన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామం వద్ద రహదారిపై కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తాపడగా అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా లారీ డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన వడ్డే అభినవ్, మణిమాల, ద్రవిడ కౌశిక్, వాహన డ్రైవర్ జయేశ్‌లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## టీటీడీ కీలక నిర్ణయం

### స్థానికులకు ఆ రోజు దర్శనం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి స్థానికులకు గుడ్‌న్యూస్ తెలిపింది. టీటీడీ బోర్డు ఈనెల 18న తీసుకున్న నిర్ణయం మేరకు ఇకపై ప్రతినెల మొదటి మంగళవారం డిసెంబర్ 3న స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఇందుల్లో భాగంగా డిసెంబర్ 1న తిరుపతి మహతి ఆడిటోరియంలో , తిరుమలలోని బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్ ఉదయం 5 గంటలకు టోకెన్లు జారీ చేయనున్నట్లు ప్రకటించింది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి , రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు తమ ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చని అధికారులు వెల్లడించారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు 10 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,147 మంది భక్తులు దర్శించుకోగా 23,096 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.77 కోట్లు వచ్చిందన్నారు.

## ఏపీలో దంచికొడుతున్న భారీ వర్షాలు

- కాకినాడపై ఫెయింజల్ తుపాన్ ప్రభావం
- ఉప్పాడ తీరంపై తీవ్రం ప్రభావం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- కోత బారిన తీరప్రాంత గ్రామాలు
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచన
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఫెంగల్ తుపాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. రాయలసీమ, కోస్తాంధ్రలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా.. నిన్న రాత్రి నుంచి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడుతున్నాయి. రోడ్లపై నీరు కూడా నిలుస్తోంది. పెన్నానదిలోకి వర్షపు నీరు పెరుగుతోంది. తిరుమలలో వర్షానికి తోడు ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలి అని టీటీడీ తెలిపింది. ఇక కొన్ని జిల్లాల్లో రైతులు ఆరబెట్టిన వరి ధాన్యం వానకు తడిసిపోయింది. దాంతో వారు ఆవేదన చెందుతున్నారు. సముద్ర తీరపు ప్రాంత మత్స్యకారులు, గ్రామస్థులు నిత్యం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ తమ ఇళ్లు, భూములు సముద్రంలో కలిసి పోతాయోనని బెంబేలెత్తిపోతున్నారు. ఫెయింజల్ తుపాన్ ప్రభావం కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంపై తీవ్రంగా చూపింది. గత రెండు రోజులుగా సముద్రంలోని పెను మార్పులు ఏర్పడి రాకాసి అలలు తీవ్ర ప్రభావం చూపాయి. కెరటాల తాకిడికి తీర ప్రాంత గ్రామాలు కోత బారిన పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, గృహాలు, చెట్లు నేలకొరిగి సముద్రంలో కలిసిపోయాయి. బాధితులు నిలవడానికి నీడ లేక రోడ్డున పడ్డారు. ప్రధానంగా ఉప్పాడ, మాయాపట్నం సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు కోత బారిన పడ్డాయి. నెల రోజుల వ్యవధిలో రెండు తుపాన్ల ప్రభావం తీర ప్రాంత గ్రామాలపై పడటంతో మత్స్యకార కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయి. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరికి 150 కిలోమీటర్లు, చెన్నైకి 140 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. సాయంత్రానికి తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వద్ద, కారైకాల్-మహాబలిపురం మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

క్రైమ్ మిర్రర్
సినిమా
ఆదివారం
1-12-2024




# కిర్రాకు లవ్వు పుట్టినట్టు..

ధర్మ, ఐశ్వర్య జంటగా నటిస్తున్న చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' ఉపశీర్షిక. కిరణ్ తిరుమలశెట్టి దర్శకుడు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ సినిమాలోని 'బాగి బాగి..' అనే లిరికల్ సాంగ్‌ను శుక్రవారం విడుదల చేశారు. శ్రీవసంత్ స్వరపరచిన ఈ గీతాన్ని చంద్రబోస్ రచించగా, జావెద్ అలీ ఆలపించారు. 'సర్రంటు కరెంట్ షాక్ కొట్టినట్లు, నరాలు గుర్రాలై దౌడు తీసినట్లు, బుర్రంత గిర్రంటు సుట్టు తిరిగినట్టు..కిర్రాకు లవ్వు పుట్టినట్టు బాగి బాగి సూడరాదే కొంచెం ఆగి..' అంటూ యూత్‌ఫుల్‌గా ఈ పాట సాగింది. యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తీశామని చిత్ర బృందం పేర్కొంది. పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రీవసంత్, రచన-దర్శకత్వం: కిరణ్ తిరుమలశెట్టి.



## రాజ్‌కుంద్రా ఇళ్లు, కార్యాలయాల్లో
# ఈడీ దాడులు


బాలీవుడ్ నటి శిల్పా శెట్టి భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా నివాసాల్లో ఈడీ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టారు. పోర్న్ వీడియోలు తీసిన కేసులో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలిసింది. రాజ్ కుంద్రా నివాసంతోపాటు కార్యాలయాల్లోనూ ఈడీ తనిఖీలు చేపడుతోంది. సన్నిహితుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.ఔత్సాహిక నటీనటులతో అశ్లీల చిత్రాలు తీయించి.. వాటిని విదేశీ యాప్‌ల్లో అప్‌లోడ్ చేసిన కేసులో రాజ్ కుంద్రాను 2021 జూన్‌లో ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తలిసిందే. ముంబై పోలీసుశాఖకు చెందిన ప్రాపర్టీ సెల్.. పోర్న్ వీడియోలు చేస్తున్న ఓ ముఠాను పట్టుకోగా అప్పట్లో ఈ వ్యవహారం బయటపడింది. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌ల కోసం షార్ట్ ఫిల్మ్స్ చేస్తున్నామన్న నెపంతో వాళ్లు పోర్న్ వీడియలు తీస్తున్నట్లు గుర్తించారు. పోర్న్ వీడియోలు షూట్ చేసిన తర్వాత.. వాటిని వీట్రాన్స్‌ఫర్ ద్వారా విదేశాలకు ఆ కామెంట్‌ను పంపిస్తారు. అయితే భారతీయ చట్టాల నుంచి తప్పించుకునేందుకు ఆ అశ్లీల చిత్రాలను అక్కడి యాప్స్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ కేసును విచారిస్తున్న క్రైం బ్రాంచ్ పోలీసులకు ఈ విషయాలు తెలిశాయి. ఈ వ్యవహారంలో ఉమేశ్ కామత్ అనే వ్యక్తిని క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. అతను రాజ్‌కుంద్రా వద్ద పనిచేసేవాడు. ఉమేశ్ కామత్‌ను అరెస్టు చేసిన తర్వాతే.. ఆ పోర్న్ రాకెట్‌లో కుంద్రా పాత్ర ఉన్నట్లు తేలింది. విచారణ అనంతరం పక్కా ఆధారాలతో 2021 జులై 20న రాజ్ కుంద్రాను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులు విడుదలయ్యారు.

# 'వికటకవి' ఓ కొత్త అనుభవం



'వికటకవి' వంటి పీరియాడిక్ బ్యాక్‌గ్రౌండ్ సిరీస్‌కు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేయడం ఛాలెంజ్‌గా అనిపించిందని, ఈ సిరీస్ కోసం ఎంతో పరిశోధన చేశానని చెప్పింది గాయత్రి దేవి జోశ్యుల. ఆమె కాస్ట్యూమ్ డిజైనర్‌గా వర్క్ చేసిన 'వికటకవి' డిటెక్టివ్ వెబ్ సిరీస్ ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతున్నది. నరేష్ ఆగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా కాస్ట్యూమ్ డిజైనర్ గాయత్రి దేవి జోశ్యుల మాట్లాడుతూ 'నేను చెన్నైలో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ చేశారు. మైక్రోసాఫ్ట్‌వంటి ప్రముఖ కంపెనీలో పనిచేశా. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి సినీరంగం వైపు అడుగులు వేశాను. 'కుడిఎడమైతే' సిరీస్ ద్వారా కాస్ట్యూమ్ డిజైనర్‌గా నా ప్రయాణం మొదలైంది' అని చెప్పింది.'వికటకవి' సిరీస్ విశేషాల గురించి చెబుతూ 'ఇది తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. దీనికోసం 1940లో హైదరాబాద్ ఎలా ఉందో రీసెర్చ్ చేసి తెలుసుకున్నా. 'మాభూమి' సినిమా చూడటం వల్ల అప్పటి ప్రజల వేషధారణ, సంస్కృతిపై ఓ అవగాహన వచ్చింది. మరింత రిఫరెన్స్ కోసం లైబ్రరీలకు వెళ్లి ఆర్టికల్స్ చదివాను. ఆ సమాచారం ఆధారంగా కాస్ట్యూమ్ డిజైన్స్ సిద్ధం చేశా' అని పేర్కొంది. 'వికటకవి' టెక్నికల్‌గా తనకు మంచి ఎక్స్‌పీరియన్స్‌నిచ్చిందని, తదుపరి సతీష్ వేగేశ్న దర్శకత్వంలో రూపొందిస్తున్న 'మర్మయోగి' వెబ్‌సిరీస్‌తో పాటు 'మానసచోర' అనే సినిమాకు పనిచేస్తున్నానని గాయత్రి దేవి జోశుల తెలిపింది.

# అర్జున్ మహాక్షయ్ పోరాటం




కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'మ్యాక్స్'. వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్ కీలక పాత్రధారులు. విజయ్ కార్తికేయ దర్శకుడు. కలైపులి ఎస్ ధాను నిర్మాత. ఈ చిత్రం తెలుగులో డిసెంబర్ 25న విడుదల కానుంది. అర్జున్ మహాక్షయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ఇందులో సుదీప్ కనిపించనున్నారని, సుదీప్ నట విశ్వరూపాన్ని ఆవిష్కరించే సినిమా ఇదని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త హోర్నడ్, సుకృతి వాగల్, అనిరుద్ భట్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: శేఖర్‌చంద్ర, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: వి.క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్.



# ఇలాంటి కేరక్టర్‌ని ఎవరూ ఊహించరు: అలియాభట్

'గంగూభాయ్ కతియావాడీ' తర్వాత సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వంలో అలియాభట్ చేస్తున్న సినిమా 'లవ్ అండ్ వార్'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగుతున్నది. అలియా, విక్కీ కౌశల్‌పై కీలక సన్నివేశాలను బన్సాలీ తెరకెక్కిస్తున్నారు. రణబీర్ కపూర్ ఇందులో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా గురించి ఇటీవల అలియా మీడియాతో మాట్లాడింది. 'లవ్ అండ్ వార్' ఓ పిరియాడిక్ డ్రామా.ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించే పనిలో ఉన్నారు సంజయ్‌లీలా బన్సాలీ. ప్రేక్షకుల్ని కొన్ని దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లనున్నారాయన. ఆయన దర్శకత్వంలో మళ్లీ నటించడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నా పాత్ర డిఫరెంట్‌గా ఉంటుంది. ఇలాంటి కేరక్టర్‌ని ఎవరూ ఊహించరు. నటిగా నాలోని కొత్తకోణాన్ని 'గంగూభాయ్' ఆవిష్కరించింది. అలాగే ఈ సినిమాలో కూడా కొత్త అలియాను చూస్తారు. 2026 మార్చి 20 వరకూ వెయిట్ చేయండి.' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.

# విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వరుణ్ తేజ్ 'మట్కా'



విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి రాబోతుంది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బర్మా నుంచి వైజాగ్‌కు శరణార్థిగా వస్తాడు వాసు (వరుణ్ తేజ్). ఓ హత్య చేసి చిన్నతనంలోనే జైలుకు వెళ్తాడు. అక్కడ రాటు తేలిపోతాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.